# అన్నదాత కు ఘనసన్మాణం





**బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**

కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రంలో శ్రీ వాగ్దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్(చందన్న) ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ (చందన్న) ను కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సందీప్ అనిల్ శివ,వినయ్ రామకృష్ణ రాము, విక్రాంత్. కాలనీవాసులు మారుతి ప్రభాకర్ గజేందర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు**

**వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన కామ్రేడ్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళు లుఅర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉరికొయ్యలను ముద్దాడిన వీర కిషోరం నేటి యువతి, యువకులు భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో వారి జీవిత చరిత్రను పొందుపరచాలని అన్నారు,అదేవిధంగా ఈ దేశంలో నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగి ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఆనాడు భగత్ సింగ్ బ్రిటిష్ పార్లమెంట్ పై బాంబులు వేసి కరపత్రాలు విసిరినాడు,నేటి యువత వారి




ఆదర్శభావాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్,మెట్టు లక్ష్మీనారాయణ,గుండెగాని నాగరాజు బాలగోని రాజు, బాలాగోని మచ్చ గిరి,దాసరి మాణికుమార్, కనబోయిన శివసాయి,ఆదిమూలం రమేష్ ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం తోట ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 28:**



బొల్లారం తోట ముత్యాలమ్మ దేవాలయంలో దేవి శరన్నవరత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆదివారం శ్రీ మహా చండీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి ఏటా దేవి శరన్నవరాత్రోత్స వాలు తోట ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా జరుగుతాయని ఆలయ ప్రధానార్చకులు మహేష్ కుమార్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఉద్యమకారుల చైతన్య యాత్ర విజయవంతంగా ఈసీఐఎల్ చౌరస్తా నుండి కీసర మహాశివుని ఆలయం వరకు సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొని చైతన్య యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. చైతన్య యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు నా వంతు సహాయ సహకారాలు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉద్యమకారులకు న్యాయం జరిగేందుకు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని న్యాయం జరిగేంత వరకు పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు.ఉద్యమకారుల ఫోరం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఈసీఐఎల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన యాత్ర కీసర మహాశివుని ఆలయం వద్దకు చేరుకోవడం జరిగింది. ఇకనైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరాలని




ఈ ముఖ్యమంత్రినీ మేల్కొల్పాలని ఆ మహా శివునికి ప్రార్థనలు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దయానంద్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్ర భాను నాయక్ సీనియర్ నాయకులు జగన్ నరేందర్ గౌడ్ జంగయ్య భాను భాను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ ముగిసే వరకు ఇసుక లా రీలను నిలిపి వేయాలి

**మంగపేట,సెప్టెంబర్ 27, రిపోర్టర్ :తులసి (శు భోదయం న్యూస్ ):**

సద్దుల బతుకమ్మ దసరా పండుగ ముగిసే వరకు ఇసుక లా రీలను నిలుపుదల చేయాలని రమణక్కపేట గ్రామ అధ్య క్షులు ఇందారపు లక్ష్మణ్ రావు ఆదివారం ఓ పేపర్ ప్రక టనలో అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట,వెంకటా పురం,వాజేడు, మండలాలలో నడు స్తూన్న ఇసుక క్వారీల నుంచి వస్తున్న ఇసుక లారీల వల్ల సద్దుల బతుకమ్మ దసరా సమీపిస్తున్న తరుణంలో పట్టణాల నుండి అలాగే స్కూళ్ల నుండి కాలేజీల నుండి విద్యార్థిని విద్యా ర్థులు సొంత ఊర్లకు చేరుకున్నారు.అలా గే వివిధ పనులు చేసుకుంటూ పట్ట ణాల్లో జీవించేవారు. ఈ పండుగలను ఆ నందంగా జరుపు కోవాలని సొంత ఊర్లకు చేరుకున్నారు. ఏ దైనా పని నిమిత్తం బయటకు వెళ్లాలంటే ఇసుక లారీలతో ప్ర యాణం అత్యంత ప్రమాదకరంగా మారింది.రోడ్డుపై నిల పడం వల్ల పండుగలు సమీపించి ఊర్లలో రద్దీ పెరిగిన దృష్ట్యా ఎటువంటి ప్రమా దాలు అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉండాలంటే పండుగ ముగిసే వరకు ఇసుక లారీ లను అధికారులు నిలిపి వేయాలని రమణక్కపేట కాం గ్రెస్



పార్టీ గ్రామ కమి టీ అధ్యక్షుడు ఇందా రపు లక్ష్మణరావు అ ధికారులను డిమాం డ్ చేశారు.మండల వ్యాప్తంగా కూడా ప్రజలు ఇదే కోరు కుంటున్నారని ఆ యన తెలియజేశారు. అధికారులు స్పందించి కొద్ది రోజుల వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలని కోరారు.

## బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 28:**



కంటోన్మెంట్ బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ స్వస్థక్ పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ ఆస్పత్రి స్పెషలిస్ట్ వైద్యుల నేతత్వంలో పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వైద్యులు నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయిబాబా, క్షయ వ్యాధి పర్యవేక్షకులు జయకర్ జేమ్స్, సిబ్బంది ప్రేమ సుందరి, మహాదేవ్, పీఎచ్ సి సిబ్బంది పద్మ, బాలమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ జలవిద్యుత్ కేంద్రంలో దుర్గామాత శవన్నావరాత్రులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్):**



సింగూర్ జల విద్యుత్ కేంద్రంలో జై దుర్గామత! జై జై భవాని!! శవన్నవరాత్రులు సందర్భము గా ఆదివారం నాడు 28.09.2025న ఉదయము సింగూరు జల విద్యుత్ కేంద్రములో శ్రీ దుర్గా మాత అమ్మవారికి మహాభిషేకము పూజా కార్యక్రమము చేయడమైనది, ఈ కార్యక్రమంలో రీజినల్ సహాయ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు,మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్, మరియు ఆర్టిజన్ నాయకులు శ్రీ శ్రీకాంత్, తదితరులు పాల్గొని అమ్మవారికి పూజలు చేసి సింగూరు జల విద్యుత్ కేంద్రము 365 రోజులు పవర్ జనరేషన్ ఉత్పత్తి అయ్యి, ఈ 2025– 26 సంవత్సరం అత్యధిక విద్యుత్ ఉత్పత్తి జరగాలని మరియు ఉద్యోగస్తులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించడమైనది. జై భవాని.

## బల్గెర గ్రామంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం..

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు !!**

**గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :**



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో మొన్న వడ్డే నాగప్ప గుడిసె కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది.. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు గారు దగ్ధమైన గుడిసెను సందర్శించి,బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.... ఈ కార్యక్రమంలో బాసు గోపాల్,సామెలు,రజిని బాబు,బాసు బొజ్జయ్య నాయుడు,రాజు చాకలి శ్రీనివాసులు, డాక్టర్ నాయుడు, వీరేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ లో మూడు కోట్ల 23 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)**




అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ, వందనాపురి కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీ, మల్లికార్జున హిల్స్ కాలనీలలో మూడు కోట్ల 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యు జి డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కులపై రైతులకు అవగాహన

**జిల్లా జడ్జి డి వి.వి చంద్ర ప్రసన్న**

సంగెం ఐత. కుమార్. మండల రిపోర్టర్ ( శుభోదయం న్యూస్):

మండలంలోని తీగరాజపల్లి రైతు వేదిక, మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో జరిగిన రైతు చట్టాల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి డివివి చంద్ర ప్రసన్న హాజరై మాట్లాడుతూ రైతులు తమ భూహక్కుల గురించి తెలుసుకొని వాటిపై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని అన్నారు. రైతు తనకున్న భూహక్కులు ఆర్ ఓ ఆర్ పాస్ పుస్తకం పై అవగాహన కలిగి ఉండి తను కోల్పోయిన భూమిని ఎలా పొందాలి,వారసత్వ హక్కును ఎలా సాధించాలి, తనకున్న భూమి ఇతరులకు వెళ్లినప్పుడు తిరిగి ఎలా పొందాలి అన్న సమస్యలపై అవగాహన పెంచుకొని ముందుకు సాగాలన్నారు. భూమిని కోల్పోయిన రైతులకు జిల్లా న్యాయవ్యవస్థ ఒక్క రూపాయి ఆశించకుండా రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా సహకరిస్తుందని రైతులకు కేటాయించిన చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు.




**రెవెన్యూ అధికారులపై అసహనం:**

సమావేశంలో జిల్లా జడ్జి రైతులకున్న సమస్యలు తెలుసుకోవాలని రైతులని అడగగా సమావేశానికి హాజరైన రైతులు చాలా సమస్యలను జడ్జి దృష్టికి తీసుకురాగా ఒక్క సమస్యను రెవెన్యూ అధికారులు తీర్చలేదని, జడ్జి డిటిపై అసహనం వ్యక్తం చేశారు ఇలాంటి సమస్య తిరిగి పునరావృతం అయినట్లయితే మీ పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సభాముఖంగా హెచ్చరించారు. ఎవరికి అన్యాయం జరిగినా నేరుగా జిల్లా న్యాయస్థానానికి వెళ్లి న్యాయం పొందాలని సూచించారు. న్యాయవాదులకు డబ్బులు చెల్లించకుండా న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, డిటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కందగట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుపంచల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్





పటాన్చెరు : (శుభోదయం న్యూస్)

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో శ్రీనగర్ కాలనీకి చెందిన రాజు కుమారులు సత్య, వరుణ్, కూతురు ప్రణతి పుట్టుపంచలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజారా ప్రెసిడెంట్ రాములు నాయక్ పాల్గొన్నారు. ప్రిథ్వీరాజ్ రాములు నాయక్ కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుంబ బంధాలను మరింత గాఢం చేస్తాయి. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ వేడుకలో స్థానిక నాయకులు, యువత, ప్రజలు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

# గంగమ్మ శాంతించమ్మ అంటూ ప్రత్యేక పూజలు





**మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కమ్మ చెరువు తల్లికి శాంతి పూజలు**

జిన్నారం : (శుభోదయం న్యూస్)

జిన్నారం గ్రామంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కమ్మ చెరువు అలుగు వద్ద మరియు అక్కమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు పండితులు లక్ష్మణ చారి ఆధ్వర్యంలో గుమ్మడికాయ కొట్టి పసుపు కుంకుమ అర్చనతో కొబ్బరికాయ కొట్టి అమ్మవారికి వస్త్రాలు సమర్పించి తల్లి శాంతించాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మాం దర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఈది గాని మల్లేష్, పర్వతాలు, మల్లేష్,యాదయ్య, శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొని గంగమ్మ తల్లి శాంతించాలని అక్కమ్మచెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## వేడెక్కుతున్న రాజకీయం

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్)




జిల్లా పరిషత్ చైర్మన్ జెడ్పిటిసి,ఎంపీటీసీ లో,స్థానాల రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎస్సీ జనరల్ గా ఖరారు చేశారు, మంత్రి దామోదర తన కుమార్తె త్రిషను జెడ్పి చైర్ పర్సన్ గా ప్రయత్నాలు చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి, రిజర్వేషన్లు ఖరారు కావడంతో టిఆర్ఎస్, బిజెపి, నాయకులు టికెట్ల కోసం తమ వంతు ప్రయత్నాలు ఇప్పుడే ప్రారంభించారు.

# సిద్దిపేట జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):



సద్దుల బతుకమ్మ సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు.. ఎంగిలి పూలను వెదజల్లుకొనే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు, తీరొక్క రంగులతో బతుకమ్మ అడుకొని రేపు జరుపుకునే పెద్ద బతుకమ్మ గొప్పగా చేసుకుంటామని చెప్పారు. దేశంలో పూలతో చేసుకొనే ప్రకృతి దేవతగా పూజించే, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రకృతి ప్రేమకు ప్రతీక గా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందని చెప్పారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించారన్నారు , రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. ప్రతి ఏటా బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసామని గుర్తు చెసారు.. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బీర్కూర్ లో అట్టహాసంగా అట్ల బతుకమ్మ.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రం లో అట్ల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆడపడుచులు రంగురంగు పూవులు తెచ్చి రంగురంగు ల బతుకమ్మ పేర్చి సంతోషంగా బతుకమ్మా సంబరాలు నిర్వహించారు. బీర్కూర్ ప్రధాన కూడలి గాంధీ చౌక్ లో పట్టణం లోని అన్ని బతుకమ్మలు తీసుకొచ్చి ఒకేదగ్గర బతుకమ్మలు ఆడి బాజన్ తలాబ్ లో నిమర్జనం చేశారు. గ్రామ పెద్దలు పోలీసు అధికారులు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన మల్దకల్ పద్మశాలి ముద్దుబిడ్డ

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్ -2 ఫలితాలలో జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ గ్రామనికి చెందిన దామ నందకుమార్ సన్నాఫ్ ధామ వెంకటేష్ తల్లి పద్మావతి సెక్రటేరియట్లో ఏఎస్ఓ గా కొలువు సాధించడం తో కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు.

**విద్యాభ్యాసం:-**

ఈయన వ్యవసాయ కుటుంబానికి చెందిన వెంకటేష్ మరియు పద్మావతి మొదటి సంతానం. ఈయన 1 తరగతి నుండి4వరకు మల్దకల్, 5 నుండి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల, ఇంటర్ మహబూబ్నగర్, ఇంజనీరింగ్ హైదరాబాద్ లో ఉన్నత చదువులు చదవడం జరిగింది. అలాగే గ్రూప్ -2 మరియు గ్రూప్-3 గ్రూప్-4, మొత్తం 3 ఉద్యోగాలు అతి చిన్న వయస్సులో సాధించడం జరిగింది. అతి చిన్న వయసులో మూడు ఉద్యోగాలు సాధించిన నందకుమార్ ఇంకా భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు సాధించాలని మల్దకల్ గ్రామ ప్రజలు, పద్మశాలి కుల బాంధవులు ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## బీసీ రిజర్వేషన్ కు ఎవరైనా అడ్డుపడితే ఊరుకునే ప్రసక్తే లేదు

**బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం**

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 28:-



మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం బీసీ రిజర్వేషన్ విషయమై ఆదివారం నాడు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన రామాయంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కు ఎవరైనా అడ్డుపడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.గతంలో సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎన్నికలకు వెళ్లడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు ఆయిన తర్వాత అదే లెక్క ప్రకారం జీవో తీసుకువచ్చి ఎన్నికలకు వెళ్లే సమయంలో కొంతమంది దుష్టశక్తులు బీసీల రిజర్వేషన్ కు అడ్డుపడుతున్న వారిని పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు.ఈ దేశంలో సంపద గాని నిర్మాణాలను సృష్టించే ఎస్సీ బీసీలే కాబట్టి ఈ దేశాన్ని అభివృద్ధి చేయాలంటే ఒక రోడ్డు వెయ్యాలన్న ఒక ప్రాజెక్టు కట్టాలన్న మన ఎస్సీలు బీసీలు కాబట్టి వారిని తక్కువ అంచనా వేసి చూస్తే మాత్రం సహించేది లేదన్నారు.ఎవరైతే బీసీల రిజర్వేషన్ పై కోర్టుకు వెళ్లారో వారిని పట్టించుకునే అవసరం లేదన్నారు.అదే మొండిగా రాష్ట్ర ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నగార మోగించి ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చి నిండా ముంచిందన్నారు.ఏనాడు కూడా కోర్టు దృష్టికి పోలేదని ఉద్యమాలు కూడా చేయలేదన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని గత 50 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మమ్మల్ని సుమారుగా గత 70 సంవత్సరాల నుండి బీసీలకు పట్టుదల లేక రాజకీయంగా మాకు అవకాశాలు లేక అణిగిపోతున్నామన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వం మాకు రిజర్వేషన్లు ఇస్తా ఉంటే కొంతమంది దుష్టశక్తులు అడ్డుకుంటున్నారని వారిని ఏమాత్రం సహించేది లేదన్నారు. మేము ఈ దేశంలో మాకు సర్దార్ సర్వాయి పాపన్న పది మందితోని మొదలుకొని 12 వేల మంది సైన్యాన్ని చేసుకొని కొడితే కోటనే కొట్టాలని చెప్పి మొగల్ రాజ్యాన్ని అంతం చేసి గోల్కొండ కోటను ఎలిన సర్దార్ పాపన్న వారసులమన్నారు.ఎవరైతే అన్యాయానికి గురిచేస్తే వారిని రోకలిబండతో తరిమిన వీరనారి చాకలి ఐలమ్మ,తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వారసులమన్నారు.అటువంటి పోరాట ప్రతిమను అందుకొని దేశంలో కానే రాష్ట్రంలో కానీ బీసీల రాజ్యాన్ని సృష్టించి మా వాటాన్ని మీకు ఇచ్చుడు కాదు మేమే మీకు వాట ఇచ్చే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.

## అక్కడ బంగారం ధర రూ.2.23 లక్షలు..!

ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గ చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ కు 3,759 డాలర్ వద్ద ట్రేడవుతోంది. భారత్‌కు సరిహద్దున ఉన్న నేపాల్‌లోనూ బంగారానికి మంచి డిమాండే ఉంటుంది. దీంతో ఇక్కడ బంగారం ధర ప్రస్తుతం టోలాకు (11.66 గ్రాములు) రూ.2,23,200 (నేపాలీ రూపాయలు) లకు చేరింది. భారత రూపాయితో పోలిస్తే నేపాలీ రూపాయి విలువ తక్కువగా ఉంటుంది. ఒక్క భారత రూపాయి 1.6 నేపాలీ రూపాయలకు సమానం. ఇక భారత్ విషయానికి వస్తే బంగారం ధరలు గత వారం రోజులుగా స్థిరమైన పెరుగుదలను చూశాయి.

